సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం 07 నవంబర్ 2023 పేజీలు 8

# కామారెడ్డి పై కాంగ్రెస్ లెక్క తప్పుతోందా ?

**షబ్బీర్అలీ లేకుండా విజయం సాధ్యమేనా ?**

**రేవంత్ తప్పటడుగు వేసాడా ?**

**రేవంత్ రెడ్డి పోటీ చేస్తే బి ఆర్ ఎస్కు కలిసి వచ్చినట్లేనా ?**

**షబ్బీర్ అలీనే బలమైన అభ్యర్థి అంటున్న సొంత పార్టీ నేతలు !**

**అభ్యర్థి మార్పు వెనక భారీ మంత్రాంగం నడుస్తుందా ?**

**నిజామాబాద్ కు మారితే ఎం ఐ ఎం మద్దతు ఉన్నట్లేనా ?**

**కామారెడ్డి లో ఆసక్తి కర చర్చ !**

**షబ్బీర్ మార్పు వార్తలతో బి ఆర్ ఎస్ లో జోష్ !**


**త్రిముఖ పోరులో పై చేయిపై చర్చ !**

**షబ్బీర్ మారితే మరో వ్యూహం అంటున్న బిజెపి !**


**నిజామాబాద్ అర్బన్ పై సైతం ప్రభావం !**

**( టి. బాలార్జున్ గౌడ్ )**

నిజామాబాద్ , నవంబర్ 4,సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలంగాణ లో అధికారమే లక్ష్యం గా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి అభ్యర్థి ఎంపికలో తప్పటడుగు వేసిందన్న వాదన బలంగా వినిపిస్తోంది.షబ్బీర్ అలీ నీ కాదని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కామారెడ్డి బరిలో నిలవడం సాహసం అన్న చర్చ తెరపైకి వచ్చింది . అందుకు ఆ పార్టీ నేతలే షబ్బీర్ మార్పు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. గత మూడు ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి ఎదుర్కొన్నా ఆయన నియోజకవర్గం లో తిరుగులేని నేతగా కొనసాగారు. దీంతో ఆయన పై ప్రజల్లో సానుభూతి పెరగటం , ఆయనకే అవకాశం అంటూ సర్వే సంస్థలు వెల్లడించిన పరిస్థితి ఉంది.అదే సమయం లో అనూహ్యంగా ముఖ్యమంత్రి కేసి ఆర్



కామారెడ్డి అభ్యర్థి కావడంతో అందరి దృష్టి షబ్బీర్ అలీ వైపు మళ్లింది. ఈ సారి గెలుపు ఖాయం , ఉన్నత పదవి వచ్చినట్లే అని భావిస్తున్న తరుణంలో కే సి ఆర్ పోటీ అన్న అంశం సందిగ్ధం లోకి నెట్టింది. మరో వైపు బిజెపి అభ్యర్థి సైతం బలంగా ఉండటం తో త్రిముఖ పోరులో షబ్బీర్ కే కలిసి వస్తుందంటూ , రేవంత్ రెడ్డి పోటీ అంటేనే కాంగ్రెస్ నేతలు పెదవి విరుస్తున్న విచిత్ర పరిస్థితి కాంగ్రెస్ లో కనిపిస్తోంది. ఇక్కడ షబ్బీర్ అలీ నే బలమైన నేతగా కాంగ్రెస్ వర్గాలు బాహాటంగా చెప్పుకున్నారు. షబ్బీర్ అలీ నీ కలిసి ఇదే విషయాన్ని స్పష్టం చేసినా పలితం లేకపోగా , అయిష్టంగా ఉ న్నట్లు తెలుస్తోంది. మరో వైపు రేవంత్ వర్గం సైతం పంతం తో పోటీ కి దిగుతున్నట్లు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.కే సి ఆర్ పై సై అంటున్న రేవంత్ వర్గం కామారెడ్డి లో రాజకీయాలను అంచనా వేయలేక పోయిందని స్థానికులు భావిస్తున్నారు. రేవంత్ కు కామారెడ్డి తో రాజకీయ అనుబంధం తక్కువే కాగా , కామారెడ్డి ప్రత్యేక రాజకీయాలకు వేదిక అన్నది అంచనా వేయలేదు. ఓ వైపు కే సి ఆర్ వర్గం లోనూ ఇదే చర్చ ఉన్నా అధికార బలం తో నెట్టుకు రావాలని భావిస్తున్న పరిస్థితి ఉంది.మరో వైపు కాంగ్రెస్ ముఖ్య నేతలు కామారెడ్డి లో రేవంత్ గెలుపు అవకాశాలు ఎలా అంటూ ఆరా తీస్తున్నారు.కామారెడ్డి తో సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉన్న షబ్బీర్ అలీ లేకుండా ఎలా నెట్టుకొస్తరన్న ఆందోళన ఆ పార్టీ లో కనిపిస్తోంది. ప్రధానమైన మైనార్టీ ఓట్లు , గిరిజనుల ఓట్ల పై షబ్బీర్ అలీ మాత్రమే పట్టున్న నేత కాగా రేవంత్ ఎలా సాదిస్తరన్న వాదన ఆ పార్టీ లో కనిపిస్తోంది. షబ్బీర్ ను కాదని రేవంత్ పోటీ వల్ల తమకు కష్టం తప్పినట్లేనని అధికార పార్టీ భావిస్తోంది. మరోవైపు బి ఆర్ ఎస్ అభ్యర్థి గా కామారెడ్డి నుండి ముఖ్యమంత్రి కే . చంద్రశేఖర్ రావు బరిలో నిలవడం తో అందరి దృష్టి కామారెడ్డి వైపు మళ్లింది. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉన్న కే సి ఆర్ సిద్దిపేట లో ఒకసారి మినహా మరెప్పుడూ ఓటమి చెందక పోగా కామారెడ్డి లోనూ ఆయనకు భారీ మెజారిటీ ఇస్తామంటూ ఇప్పటికే ఆ పార్టీ నేతలు ప్రకటించారు. అయితే కే సి ఆర్ పోటీ ప్రకటన అటు అధికార పార్టీ తోపాటు కాంగ్రెస్ , బి జె పి లోనూ ప్రకంపనలు సృష్టించింది. ఆయా పార్టీ ల్లో ఒత్తిడి పెరగడం అటుంచితే కే సి ఆర్ ను స్థానిక నాయకులు తట్టుకుంటారా అన్న చర్చ తెరపైకి వచ్చింది. షబ్బీర్ అలీ మాత్రం స్థానికం గా ప్రచార వేడిని పెంచారు. స్థానిక అస్త్రాన్ని వాడుతూ , సెంటిమెంట్ రగిల్చారు . స్వల్ప ఓట్ల తో వరుస ఓ ట ములను మూటగట్టుకున్న ఆయనకు సెంటిమెంట్ అస్త్రం కలిసి వచ్చింది. స్థానికంగా షబ్బీర్ అలీ కి అనుకూల వాతావరణం పెరుగుతూ రాగా , అధికార పార్టీ అంతర్గత కలహాలతో గందరగోళం లో పడింది. ఒక దశలో సి ఎం కార్యాలయం కామారెడ్డి పరిణామాల పై కలవరం వ్యక్తం చేసి, నేరుగా రంగలోకి దిగింది. పలుమార్లు మంత్రి కే టి ఆర్ స్థానిక పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . చివరికి కీలక నేతను పార్టీ నుండి సాగనంపారు . అయితే ఇక్కడే కే సి ఆర్ కు స్థానికం గా వస్తున్న ఆదరణ , కాంగ్రెస్ ,



మిగతా 2వ పేజీ లో...

# అధిష్ఠానం నిర్ణయం మేరకే రేవంత్ రెడ్డి పోటీ

**- కర్ణాటక సీఎంతో కలిసి కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామినేషన్**

**- నిజామాబాద్ లో నామినేషన్ వేస్తానని షబ్బీర్ ప్రకటన**

కామారెడ్డి, నవంబర్ 06, సూర్య : కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకే రేవంత్ రెడ్డి కామారెడ్డిలో కేసీఆర్ పై పోటీ చేస్తున్నారని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డిజిల్లా కేంద్రంలోని క్లాసిక్ ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కామారెడ్డితో నాకు 34 సవత్సరాల అనుబంధం ఉందన్నారు. కేసీఆర్ పై అధిష్ఠానం నిర్ణయం మేరకు రేవంత్ రెడ్డి కామారెడ్డిలో పోటీ చేస్తున్నాడని తెలిపారు. ఈ నెల 10 న కామారెడ్డిలో కర్ణాటక సీఎం



సిద్దరామయ్యతో కలిసి రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని, అదేరోజు బహిరంగ సభలో బిసి డిక్లరేషన్ ప్రకటిస్తారని మాజీ మంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. మైనార్టీలకు రిజర్వేషన్ పేరుతో కేసీఆర్ మోసం చేశారన్నారు. అదేవిధంగా ఈ నెల 9 న నిజామాబాదులో తాను నామినేషన్ వేస్తున్నానని, అదే రోజు హైదరాబాద్ లో మైనారిటీ డిక్లరేషన్ చేయబోతున్నామన్నారు. అంతేకాకుండా బిసి సీఎం చేస్తామని చెప్తున్న బీజేపీ బిసి అధ్యక్షుడైన బండి సంజయ్ ని ఎందుకు తొలగించారో చెప్పాలన్నారు. ఇక్కడ బీజేపీ నుంచి పోటీ చేస్తున్న రమణారెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విత్ డ్రా అయ్యారని గుర్తు చేశారు. కామారెడ్డిలో 10 వ తేదీన రేవంత్ రెడ్డి నామినేషన్ వేస్తారని, లక్ష మందితో కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుందన్నారు. సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పై కాంగ్రెస్ లెక్క తప్పుతోందా ?

బిజెపి బలాబలాలు ఏమిటన్నది ప్రధాన చర్చగా మారింది. గతం లో బి ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీ ల మధ్య హెూరా హెూరీ పోరు ఉండగా షబ్బీర్ అలీ బరిలో ఉంటే కే సి ఆర్ కు గట్టి పోటీ తప్పదని స్థానికంగా చర్చ జరిగింది. అందుకు అధికార పార్టీ లో స్థానికం గా నెలకొన్న పరిస్థితులకు తోడు , పలు ప్రభుత్వ పథకాలు, మరిన్ని అంశాలు ప్రతీకులం గా మారాయి. కే సి ఆర్ ఇమేజ్ తో వాటిని ఎదుర్కొన్నా షబ్బీర్ అలీ కి సెంటిమెంట్ కొంత బలాన్ని పెంచేలా పరిస్థితులు కనిపించాయి. మరో వైపు బిజెపి గత ఎన్నికలతో పోలిస్తే తన బలాన్ని అనూహ్యం గా పెంచుకుంది. గత ఎన్నికల్లో 15 వేల ఓట్లతో ( పది శాతం ) ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది . అయితే ఈ సారి ఆ పార్టీ అభ్యర్థి వెంకట రమణారెడ్డి వినూత్న రీతిలో తన ప్రభావాన్ని పెంచుకుని గట్టి పోటీని ఇస్తున్నారు. దీంతో భిన్నమైన పరిస్థితులు ఉన్న కామారెడ్డి లో త్రిముఖ పోరు తప్పదని అంతా భావించారు. ఇక్కడే మైనార్టీ ఓట్లు కీలకం గా మారే పరిస్థితి కనిపించింది. దాదాపు 30 వేల వరకు ఉన్న ఓట్లు షబ్బీర్ అలీ కి అదనపు బలం గా రాజకీయ వర్గాలు భావించాయి. అయితే కే సి ఆర్ తన సహజ రాజకీయ ఎత్తుగడ ముందుగానే ప్రారంభించగా అందరూ ఊహించినట్లుగానే షబ్బీర్ అలీ పై ఊహాగానాలు మొదలయ్యాయి.ఆయనకు అధికార పార్టీ లో కి రమ్మంటూ, పోటీ నుండి తప్పు కోవాలని ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం . బి జె పి అభ్యర్థి కి సైతం ఇలాంటి పరిస్తి తి ఎదురయినట్లు తెలిసింది. చివరికి షబ్బీర్ అలీ అనేక సార్లు తానే పోటీ చేస్తున్నట్లు వివరణ ఇచ్చుకోవల్సి వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థుల తొ లి జాబితా వరకు కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ యే నని అంతా బావించగా ఆయనకు జాబితాలో చోటు దక్కకపోవడం తో ఒక్కసారిగా షబ్బీర్ అలీ పోటీ పై అనుమానాలు ఎక్కువయ్యాయి. ఆయన వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పినా , చివరికి రేవంత్ అభ్యర్థిత్వం తెరపైకి వచ్చింది. షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్ నుండి పోటీ కి సై అంటున్నారు. నిజానికి కామారెడ్డి లో రేవంత్ రెడ్డి కంటే షబ్బీర్ అలీ యే బలమైన అభ్యర్థి కాగా రేవంత్ పోటీ చేస్తే భారీ ఓటమి ఖాయమని ఆ పార్టీ వర్గాలు బాహాటంగా నే చెప్పుకుంటున్నాయి . షబ్బీర్ తప్పుకుంటే మైనార్టీ ల ఓట్లు రేవంత్ కు రావడం కష్టం అంటూ స్పష్టం చేస్తున్నారు. మరోవైపు షబ్బీర్ అలీ పోటీ నుండి తప్పుకుంటే ఎం ఐ ఎం నేరుగా కే సి ఆర్ కోసం రంగం లోకి అవకాశం ఉంది. ఎం ఐ ఎం ఇప్పటికే బి ఆర్ ఎస్ కు బేషరతుగా మద్దతు ప్రకటించి ప్రచారాన్ని సైతం ప్రారంబించింది. షబ్బీర్ అలీ బరిలో వుంటే మైనార్టీ నేతకు వ్యతిరేకం గా ఓట్లు బి ఆర్ ఎస్ కు కూడబెట్టడం ఎం ఐ ఎం కు ఇబ్బంది కలిగించే అంశమే కాగా షబ్బీర్ అలీ పోటీ పై ఎం ఐ ఎం సైతం తెరవెనక చక్రం తిప్పుతుందన్న వాదన వినిపిస్తోంది. షబ్బీర్ అలీ కామారెడ్డి కాదని , నిజామాబాద్ నుండి పోటీ చేస్తే అక్కడ ఎం ఐ ఎం మద్దతును ఇస్తూ , కామారెడ్డి లో బి ఆర్ ఎస్ కు పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చే అవకాశం ఉందన్న వాదన వినిపిస్తోంది. అందుకు షబ్బీర్ అలీ సమీప బంధువు ద్వారా అధికార పార్టీ ఒత్తిడి పెంచినట్లు ఇప్పటికే ప్రచారం ఉండగా షబ్బీర్ అలీ పోటీ పై మరింత ఉత్కంఠత కనిపిస్తోంది. మొత్తానికి రేవంత్ రెడ్డి కంటే షబ్బీర్ అలీ నే బలమైన అభ్యర్థి అంటూ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తో పాటు బి ఆర్ ఎస్ వర్గాలు చర్చించుకోవడం గమనార్హం. రేవంత్ పోటీకి వస్తే తమకు కలిసివచ్చినట్లే అంటూ అధికార బి ఆర్ ఎస్ వర్గాలు అనదం వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు షబ్బీర్ అలీ పోటీ అంశం పై బిజెపి అప్రమత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. షబ్బీర్ అలీ కామారెడ్డి బరి నుండి తప్పుకుంటే తమకు ఎదురయ్యే పరిస్థితుల ను ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. తమకు నియోజకవర్గస్థాయిలో ఉన్న ఓటు బ్యాంకు, అధనం గా వచ్చే అవకాశం ఉన్న వాటి పై లెక్కలు వేసుకుంటున్నట్లు సమాచారం . షబ్బీర్ అలీ కాకుండా రేవంత్ పోటీ చేస్తే బి ఆర్ ఎస్ ను ఎదుర్కోవడం ఎలా అన్న అంశం పై బిజెపి దృష్టి సారించింది.మొత్తానికి కే సి ఆర్ తో పాటు రేవంత్ రెడ్డి పోటీ ప్రతిపాదనతో కామారెడ్డి లో ఎన్నికల వేడి మరింతగా పెరగనుంది. రాష్ట్ర రాజకీయాలకు వేదికగా మారనున్న కామారెడ్డి లో నూతన సమీకరణలకు తెరలేవనుంది

## నిజామాబాదు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి లో ప్రభంజనం

కలెక్టరేట్ ,నవంబర్ 6 (సూర్యా న్యూస్)నిజామాబాదు జిల్లా రూరల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోరాష్ట్ర స్థాయి, ,పోటీలలో సిద్దిపేట్ జిల్లా విద్యార్థులు కబ్బడి బాలికలు %బ%/14 విభాగం లో మొదటి బయమతి,ఖో ఖో విభాగంలో బాలురు మొదటి బహుమతి, %బ%/19 కబడ్డీ %శ్రీశీ%బాలురర విభాగంలో మొదటి బయమతి సాధించం జరిగింది జిల్లా అధ్యక్షులు అబ్బాగోని.అశోక్ గౌడ్, ఉప అధ్యక్షులు , సంగీవ్ కోశాధికారి భాస్కర్ ,ప్రాధాన కార్యదర్శి బుస్స. మహేష్ ,ఉప కార్యదర్శి దత్తు,స్టేట్ మీట్ కోచ్ గా వవహరిచిన చందు, రంజిత్ మేనేజర్, పుష్పలత, పాలుగోన్నారు జిల్లా విద్యార్థులు లకు శుభాకాంక్షలు తెలియజేశారు

# పోలీసుల వాహనాల తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్నారు 25 లక్షల 73 వేల నగదు స్వాధీనం...




కంటేశ్వర్ నవంబర్ 06 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలో అక్రమంగా తరలిస్తున్న 25,7300/- నగదును స్వాధీన పంచుకున్నట్లు ఎసిపి కిరణ్ కుమార్ తెలిపారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనావర్ ఐపీఎస్ ఆదేశాలకు ఏసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో,టౌన్ సిఐ నరహరి, నాలుగోవ టౌన్ ఎస్ఐ సంజీవ్ వారి సిబ్బందితో ఎల్లమ్మ గుట్ట ఏరియాలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.తనిఖీలో భాగంగా ఎలాంటి ఆధారాలు లేకుండా మొరదీపక్ అనే వ్యక్తి వద్ద అక్రమంగా తరలిస్తున్న 25 లక్షల 73 వేల నగదు స్వాధీన పరుచుకున్నారు.అనంతరం నగదును ఐటి అధికారులకు అప్పగించినట్లు ఏసిపి కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఉచిత విద్యను అందించాలని పి.డి. ఎస్.యు. ధర్నా




నిజామాబాద్ టౌన్, నవంబర్ 06(సూర్య న్యూస్)గిరి రాజ్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులందరికీ ఉచిత విద్యను అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, నగర అధ్యక్షులు ఎస్.కె. అషుర్ లు మాట్లాడుతూ, కళాశాలలో ప్రతీ సెమిస్టర్కు విద్యార్థులపై ఫీజుల భారం మోపడం బాధాకరమన్నారు. ఉచిత విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు, అధికారులు విద్యార్థులపై ఫీజుల భారాన్ని మోపడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటుకు కట్టబెట్టడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్రంలో గల ప్రతి ప్రభుత్వ కళాశాల, యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. గిరిరాజ ప్రభుత్వ కళాశాలలో ఫీజుల జులం తగ్గించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు అధికారులు బాధ్యత వహించాల్సిందిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర, కళాశాల పి.డి.ఎస్.యు.నాయకులు రాజేశ్వర్, వేణు, సలీం, చరణ్, సందీప్,నాగేష్, నజీర్, మంగా, ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు....

# ఏకం అవుతున్న ఆర్య వైశ్య సంఘాలు...



స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గణేష్ బిగాల కి మద్దతు తెలుపుతున్న వైశ్య సంఘం సభ్యులు...

నిజామాబాద్,నవంబర్06(సూర్య న్యూస్) నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల సమక్షంలో జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో నాగారం 300 క్వార్టర్స్ వైశ్య సంఘం నాయకులు పెద్ది మహేష్,వి.శ్రీనివాస్ మరియు సభ్యులు100 మంది బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ...బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన నాగారం వైశ్య సంఘం సబ్యులకు స్వాగతం.నిజామాబాద్ నగరంలో ని శివారు ప్రాంతమైన నాగారాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం జరిగింది.

బోధన్ రోడ్డు నుండి వర్ని రోడ్డు నుండి బిటి రోడ్డు వేసి రవాణా వ్యవస్థను మెరుగుపరిచాము.ప్రత్యేక మంచి నీటి ఫీడర్ వేసి తాగు నీరు అందిస్తున్నాము.బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన వారి భవిషత్తుకు నేను భరోసా ఉంటాను.ప్రతి ఒక్కరు ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించి బి.ఆర్.ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.

# బి.ఆర్.ఎస్ పార్టీ లో కొనసాగుతున్న చేరికలు పర్వం...



ఇందూర్,నవంబర్06(సూర్య న్యూస్)అభివృద్ధి కి అండగా ఉంటామంటూ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బిగాల మద్దతు తెలుపుతూ బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరుతున్న మహిళలు...మహిళలకు రక్షణ రక్షణ కవచం లా బి.ఆర్.ఎస్ పార్టీ...

ఎమ్మెల్యే గణేష్ బిగాల సమక్షం లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన 33వ డివిజన్ చెందిన చెందిన 200 మహిళలు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,అంబాదాస్,నవీద్ ఇక్బల్, అబ్దుల్ కుద్దుస్, అక్బర్ హుస్సేన్,బబ్బు, సగ్గి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 24వ డివిజన్ గాయత్రి నగర్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే,



నిజామాబాద్, నవంబర్06(సూర్య న్యూస్)నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల 24వ డివిజన్ గాయత్రి నగర్ లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.24వ డివిజన్ లో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యే గణేష్ బిగాల కి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ బిగాల మాట్లాడుతూ...సమైక్య పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ ప్రగతి పథంలో ముందుకు తీసుకెళు న్నారు.2014 ముందు నిజామాబాద్ నగరం అభివృద్ధి కి ఆమడ దూరం లో ఉన్న మాట వాస్తవం!బి.ఆర్.ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత నిజామాబాద్ నగరం సుందరంగా మార్చాము.మౌళిక సదుపాయలకు ప్రాధాన్యతని ఇస్తూ ప్రతి కాలనీ లో రోడ్లు,డ్రైనేజి లు నిర్మాణం చేసాము.

మిషన్ భగీరథ ద్వార మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేసి ప్రతి ఇంటికి నీరు అందిస్తున్నాము.నాటి పాలనలో స్మశాన వాటిక లో సౌకర్యాల లేమి తో ఇబ్బందికర పరిస్థితులు ఉండేవి.నేడు ఆధునిక సదుపాయాలతో వైకుంఠ దామలు నిర్మించాము.సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, నిజామాబాద్ అభివృద్దే లక్ష్యం గా పని చేస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ , మాజీ కార్పొరేటర్ యెనుగందుల మురళి,గుజ్జెటి వెంకట నర్సయ్య,%వా=% సత్య పాల్,ధర్మపురి, కస్తూరి గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సత్తా ఏంటో బీఆర్ఎస్ కు చూపిద్దాం



### -కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక..

గాంధారి (సూర్య ): కాంగ్రెస్ పార్టీ సత్తా ఈ సారి ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి సురేందర్ కు రుచి చూపించాలని మదన్ మోహన్ రావు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. సోమవారం గాంధారి మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ లో చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ టీఆర్ఎస్వీ జనరల్ సెక్రటరీ మోతిలాల్ జాదవ్, సోమారం సర్పంచ్ కిషన్, ఉప సర్పంచ్ మోతిరాం, దుర్గం సర్పంచ్ మోహన్, మాజీ సర్పంచ్ వసంత్ రావు, సొసైటీ డైరెక్టర్ సంతోష్, సురేందర్తో పాటు వివిధ గ్రామాల బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కాంగ్రెస్ ఖండువా వేసి పార్టులోకి ఆహ్వానించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఎల్లారెడ్డి లో కాంగ్రెస్ జండా ఎగురవేయాలని అన్నారు. గత ఎన్నికలలో రూపాయి రూపాయి చందాలు వేసుకొని గెలిపించిన కార్యకర్తలు, నాయకులను, నమ్మి టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధిష్టానన్ని, సోనియా గాంధీని మోసం చేసిన జాజాల సురేందర్ తగిన బుద్ది చెప్పే సమయం వచ్చిందని మదన్ మెహన్ రావు అన్నారు. ఈ ఎన్నికలలో సురేందర్ కు డిపాజిట్ రాకుండా చేసి ఆయన రాజకీయ జీవితాన్ని ఖతం చేయాలని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో 2500 వేస్తామని,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వృద్దులకు 4000 రూపాయల పెన్షన్, రైతు భరోసా పేరిట ప్రతి ఏటా ఎకరానికి పదిహేను వేల రూపాయలను రైతులకు, కౌలు రైతులకు అందించనున్నట్లు తెలిపారు. ఇల్లు లేని పేదలకు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీఆర్ఎస్పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ లు కామెల్లి బాలరాజ్ తూర్పు రాజులు, బందారు పరమేష్, లైన్ రమేష్, మదార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### కావాలి ఇందిరమ్మ రాజ్యం......

### కాంగ్రెస్ అభ్యర్థి వినయ రెడ్డి...

నిజామాబాద్, నవంబర్06(సూర్య న్యూస్)ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి మాక్లుర్ మండలంలోని కొత్త పల్లీ, గుంజిలి ,చిక్లి, వల్లభా పూర్,మెట్టు గ్రామాలలో విజయాభేరి ఎన్నికల ప్రచారాన్ని గడప గడప కు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు ప్రజలతొ మాట్లాడుతు ఇప్పటి వరకు లోకల్ వ్యక్తి ఎమ్మెల్యే కాలేదు పక్క నియోజకవర్గం నుండి వచ్చి ఎమ్మెల్యే అయ్యారు.ఈసారి లోకల్ వ్యక్తి మనోడు ఎమ్మెల్యే వుంటే మన బాధలు తెలుస్తాయి పక్కోల్లకి ఎం తెలుస్తాయి అందుకే ఈసారి నాకు అవకాశం ఇవ్వండి,ప్రతి ఊరిలో వాటర్ ట్యాంక్ లను కట్టించించిది కాంగ్రెస్ మాత్రమే.ఈ పదేళ్ల %ట=ా% జీవన్ రెడ్డి పాలనలో ఈ గ్రామాల్లో జరిగిన మేలు శూన్యం అని అన్నారు, ఒక్క గ్రామంలో కూడ డబుల్ బెడ్ రూమ్ ఇళు ్ళ కాని ఇళ్ల స్థలలు కాని ఇవ్వలేదు అని అన్నారు, వడ్ల ధ్యానం లో కడతా పేరు మీద %మీూా% కమిషన్లు దండుకున్నాడు అని కాంగ్రెస్ పార్టీ వడ్లకు 500



బోనస్ ఇస్తుంది అని అన్నారు,మా కార్యకర్తలను బయబ్రంతులకు గురిచేసే వురుకోము అని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటిలు అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో వినయ్ తోపాటు అనన్య , గోర్ధా రాజేందర్ , మండల అధ్యక్షులు రవి ప్రకాష్,మంద మహిపాల్,భూమేశ్,ముక్కెర విజయ్ ,గంగాధర్ గౌడ్,వెంకటేశ్వర్లు,డేగ పోశెట్టీ ,దెగం గంగా రెడ్డి,వాంజరి రాము,గంగయ్య, సాయి రామ్,,పురుషోత్తం,రాజు,వినోద్ అరిఫ్ ,మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ లో పలువురి చేరిక



గాంధారి ( ఎల్లారెడ్డి,సూర్య ): ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ గ్రామ సర్పంచ్ తో పాటు వార్డ్ సభ్యులు పలువురు మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ లింగం, వార్డ్ మెంబర్లు రత్నమ్మ, సాయిలు, స్పందన, రమేష్ తో పాటు గ్రామ పెద్దలు సాయిబాబా, బాలాజీ, విట్టల్ సంగమేశ్వర్ మరో 300 మంది యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ ఖండువా కప్పి పార్టులోకి మదన్ మోహన్ రావు ఆహ్వానించారు.

### వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన వ్యక్తులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక



బింగల్, నవంబర్ 06 (సూర్య న్యూస్):- బాల్కొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన వ్యక్తులు సోమవారం రోజున బాల్కొండ నియోజకవర్గంలో వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక వేల్పూర్ మండలానికి చెందిన జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీరడి భాగ్య, కాంగ్రెస్ యూత్ నాయకులు భూపాల్, భీంగల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి కర్నే చిన్న గంగయ్య మాజీ వార్డు మెంబర్, బిజెపి పార్టీ నుండి చెక్కల నర్సింగ్ మాజీ విలేజ్ కమిటీ మెంబర్, లింబాద్రి అరవింద్, తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

### కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తరుపున తొలి సెట్ నామినేషన్.




వేల్పూర్,నవంబర్06(సూర్య న్యూస్)భీంగల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తరుపున తొలి సెట్ నామినేషన్ ను ఆయన తరుపున కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటర్నింగ్ అధికారి చిత్రామిశ్ర గారికి అందజేయడం జరిగింది.అంతకు ముందు కమ్మర్ పల్లి లోని గండి హనుమాన్ దేవాలయం వద్ద నామిషన్ పత్రాలకు పూజలు నిర్వహించారు.నామినేషన్ దాఖలు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మార్పు కోరుకుంటుందని కాంగ్రెస్ పార్టిని గెలిపించాలనే దృడ నిశ్చయంతో ప్రజలు ఉన్నారని తెలిపారు.బాల్కొండ నియోజకవర్గంలో ఒక సేవకుడికి, దోపిడీదారుడికి మధ్య పోరాటం జరుగుతుందని 15 ఏళ్ళుగా సేవ చేస్తూ ప్రజల కష్ట సుఖాల్లో తోడుగా ఉంటున్న ముత్యాల సునీల్ కుమార్ గారిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు.కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంకేట రవి, భీంగల్ మండల అధ్యక్షుడు బోదిరె స్వామి,మెండోర మండల అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి,వేల్పూర్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, తడపాకల్ అనీల్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన యాదవ గుండ్ల,సాకలి సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక.



వేల్పూర్,నవంబర్06(సూర్య న్యూస్)రెంజల్ గ్రామానికి చెందిన యాదవ గుండ్ల సాకలి సంఘ సభ్యులు సుమారు 200 మంది ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.చేరిన వారిలో ప్రశాంత్ యాదవ్, సాగర్ ,గంగాధర్, ముత్తెన్న, గంగాధర్ ,రవి తదితరులు ఉన్నారు.సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సబ్బండ కులాలను ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ తోనే సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అందరూ తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు




బాల్కొండ,నవంబర్06(సూర్య న్యూస్):ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ముస్కు ముత్తెన్న, మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి పోలీస్ పృథ్వి వల్లభ్, మరో వందమంది ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ సీనియర్ నేత కాంగ్రెస్ చేరిక.



మోర్తాడ్,నవంబర్06(సూర్య న్యూస్)మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు టెలికాం డైరెక్టర్ తక్కురి సతీష్ ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సొంతగూటికి రావడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి ముత్యాల సునీల్ కుమార్ ని అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ బిజెపి నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు.

వేల్పూర్,నవంబర్06(సూర్య న్యూస్)వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు సూత్రాల మహేష్ . ఆయనకు మరియు వారి మిత్ర బృందం, బిజెపి పార్టీ నాయకులు సుబ్బు, గున్నాల రాకేష్, కున్నాల దత్తు, గున్నాల రవి మరో 350 మంది ,మెండోర మండలం వెల్కటూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ సోమ గంగారెడ్డి, షేక్ హుస్సేన్, ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ బద్దం శ్రీనివాస్, లింబన్న తో పాటు గ్రామానికి చెందిన దాదాపు 300మంది .అలాగే పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ నర్సారెడ్డి, జాన్కంపేట్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ మహిపాల్, బిజెపి యూత్ ప్రెసిడెంట్ నాని, టిఆర్ఎస్ నాయకులు ప్రసాద్, గంగారాం, నర్సారెడ్డి, గంగాధర్, మోహన్ మరో 50 మంది ,వేల్పూర్ మండలం లక్కోరా, గ్రామానికి చెందిన బి.ఎస్.పి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ముత్యాల ప్రవీణ్, గంగాధర్, రాజేందర్, తిరుపతి,అరుణ్, రవివర్మ , ప్రేమ్ కమ్మర్పల్లి మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బిజెపి నాయకులు ఉపసర్పంచ్ అశోక్, పాలెపు రాజేశ్వర్, శివానంద్, నాగార్జున, శశి మరో 50 మందికాంగ్రెస్ పార్టీ లో చేరారు.తన మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసంతో పార్టీలో చేరిన అందరికీ ముత్యాల సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి లాంటి పథకాలను తమ గుప్పిట్లో



పెట్టుకుని పార్టీ కండువా కప్పుకుంటే తమ పథకాలు వర్తిస్తాయని బెదిరిస్తున్నారని అన్నారు. బీ అర్ ఎస్ నాయకులు కల్యాణ లక్ష్మి పథకాన్ని కళ్యాణం జరిగే రోజే అందిస్తామన్నారు కానీ కళ్యాణం జరిగి ఏడాది గడుస్తున్న కళ్యాణ లక్ష్మి డబ్బులు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెళ్లి రోజున లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం కల్యాణ లక్ష్మి పథకం ద్వారా అందిస్తామన్నారు అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల వరకు అందిస్తామని ఆయన తెలిపారు. రాజకీయాలంటే ఎన్నికల సమయం లోమాత్రమే ఉండాలని ఎలక్షన్ల తర్వాత అందరు కలసి మెలిసి వుండాలని కాని నియోజకవర్గం లో ఆ పరిస్థితులు లేవన్నరు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అలుపు లేకుండా శ్రమించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సాయంకాలం ప్రత్యేక తరగతుల నిర్వహణ

కమ్మర్పల్లి.నవంబర్06(సూర్య న్యూస్):నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం–పాఠశాల విద్యా శాఖ ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు సాయంత్రం ప్రత్యేక తరగతులను ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న తెలిపారు.ఈ కార్యాచరణ ద్వారా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు అందినట్లు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం,సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు...




# బాల్కొండ ఎమ్మెల్యే స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన వేముల...



భీమ్‌గల్,నవంబర్06 (సూర్య న్యూస్)బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు వేల్పూర్ లోని తన స్వగ్రామం లోని పెద్దమ్మ గుడి లో తన సతీమణి వేముల నీరజ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వేల్పూర్ నుండి బస్సులో భీమ్‌గల్ చేరుకున్న మంత్రి వేముల నామినేషన్ దాఖలు చేశారు. తన సతీమణి వేముల నీరజ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేతిరెడ్డి సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్, హెల్త్ అండ్ వెల్ఫేర్ చైర్మన్ మధుశేఖర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ లతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిత్ర మిశ్రా కు అందజేశారు. అనంతరం వేముల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, మూడో సారి తన విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## కులసంఘాల పేరుతో కొత్త డ్రామా

### - బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులునీల నాగరాజ్ ముదిరాజ్



కామారెడ్డి, నవంబర్ 06, సూర్య :కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో నీల నాగరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ ...తరతరాలుగా బీసీ లను మోసం చేస్తున్నటువంటి రాజకీయ పార్టీలు కుల సంఘాల సమ్మేళనం పేరుతో మరొక్కసారి మోసం చేస్తున్నారు అని అన్నారు.60 శాతం ఉన్న బీసీ లకు 20 శాతం సీట్లు మాత్రమే కేయాయించిన పార్టీలని రాజకీయంగా బొందపెడతామని అన్నారు.ఏ ఒక్క రోజు కూడా కులాలని,సమస్యలని పట్టించుకోని లీడర్లు ఇప్పుడు రాజకీయ లబ్ది కోసం సమావేశాలు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వాళ్ళని ఎవరు పట్టించుకునే స్థితిలో లేరని గుర్తు పెట్టు కోవాలన్నారు.కుల సంఘం మీటింగ్ అని చెప్పి రాజకీయ పార్టీల కండువాలు కప్పే నీచ సంస్కృతికి దిగిన నాయకులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

బీసీ కుల సంఘాల సమ్మేళనం అని పెట్టి రాష్ట్రం నుండి పెద్ద పెద్ద లీడర్లు వచ్చి ఇక్కడే మకాం వేసి మోసం చేస్తున్నారని,క్షేత్ర స్థాయిలో ఎక్కడా కూడా జనాలు నమ్మే పరిస్థితి లేదన్నారు.బీసీ లని విస్మరించిన పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా బీసీ సంఘం తరుపున సుమారు 100 మందితో నామినేషన్లు వేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, ప్రధానకార్యదర్శి పెద్దోల్ల మహేష్, ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్, నరేష్,ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె..పల్లె పోచారం వెంటే
## .. నసురుల్లాబాద్ ఎంపీపీ విఠల్



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 06(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ నియోజకవర్గం లోని, పల్లె పల్లె, పోచారం వెంటే నడుస్తుందని బరాస నేత, నసురుల్లాబాద్ ఎంపీపీ విఠల్ అన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నేతలు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాలెంపీపీ పాత్రికేయులతో మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి భారీ మెజార్టీ కట్టబెట్టాలని నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. శ్రీనివాస్ రెడ్డి ఈ వయసులో కూడా యువకుని వలే పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారనీ అన్నారు. ప్రజా సేవ కోసం ఆయన ప్రయాణం వేకువనే మొదలవుతుందని, చిత్తశుద్ధిగల నేతలకు మాత్రమే ఇది సాధ్యమవుతుందన్నారు. రాజకీయాలకతీతంగా ఆయన చేస్తున్న పనులే ఆయనకు భారీ మెజార్టీ కట్టబడుతుందని దీమా వ్యక్తం చేశారు. తెరాస ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తారతమ్య బేదాలు లేకుండా అందరికీ అందేలా చర్యలు చేపట్టిన గొప్ప నాయకుడని అన్నారు. నియోజకవర్గంలోని ఓట్లలో 80% శాతం ఓట్లు పోచారంకే పడతాయని వారు ధీమా వ్యక్తంచేశారు. తెరాస ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు అందని ఊరు, కుటుంబం లేదన్నారు. నియోజకవర్గంలోని ఏ గ్రామం చూసిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని, పోచారం కృషితో చిన్న చిన్న గ్రామాల్లో కూడా సిసి రోడ్లు దర్శనమిస్తున్నాయన్నారు. మిషన్ భగీరథ, రక్షిత మంచినీటి పథకాలతో పట్టణాలు, పల్లెల్లో తాగునీటి సమస్యలు తీరాయి అన్నారు. మిషన్ కాకతీయతో చెరువుల సామర్థ్యం పెరిగి పంటల సాగుకు లేకుండా రైతులు వంటలు సాగు చేస్తున్నారన్నారు. రోడ్లకు మహర్దశ పట్టిందని రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి అన్నారు. కళ్యాణ్ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలు నిరుపేద మహిళల వివాహాలకు ఆసరా, భరోసా కల్పించిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అర్హులైన అందరికీ అందేలా చర్యలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. శ్రీనివాస్ రెడ్డి ప్రతి పల్లెలోని ప్రతి కుటుంబాన్ని గుర్తు పెట్టుకొని, వారిని పేరుపేరునా పలకరించడం అయిన ప్రత్యేకత అన్నారు. పేద ప్రజల కోసం తపించే ఆయనను నియోజకవర్గ ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఓటు వేస్తారు అన్నారు. ఆయనకు చేదోడుగా ఉంటూ ఆయన కుమారులు భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి లు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని బంగారు నియోజకవర్గంగా తీర్చి దిద్దిన పోచారంకు ఎన్నికల్లో భారీమెజార్టీ ఖాయమన్నారు. అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డికి ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మంచి మనస్సుకు ఓటు వేసి గెలిపించండి



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 06(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్న మంచి మనసున్న మనిషి, బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ప్రజలు తమ ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని 1వ వార్డు 224 బూత్ పరిధిలో బి ఆర్ యస్ నాయకులు బాన్సువాడ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగాపెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని వారు విజ్ఞాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు గురువినయ్ కుమార్, పాత బాలకృష్ణ, వహాబ్, శివదయాల్, ఎంకన్నసేటు, కొముహద్దీన్, నరసన్న, కౌన్సిలర్లు నార్ల నందకిషోర్, అమీర్, హైమద్, బాడీశీను, మీరాసేటు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఖలీల్ అడ్వకేట్, యూసుఫ్, గౌలిగూడ వెంకట్, అతిక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీ మరియు బహిరంగ సభను విజయవంతం చేయండి

## టిపిసిసి ఉపాధ్యక్షులు తాహేర్ బిన్



ఇందూర్,నవంబర్06(సూర్య న్యూస్)కాంగ్రెస్ భవన్ నందు పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ ఏఐసిసి మరియు పిసిసి కలిసి నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని నియమించడం జరిగిందని ,ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఎమ్మెల్యే అభ్యర్థిగా రేపు మొదటిసారి నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగత బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా బోర్గమ్ బ్రిడ్జి వద్ద మధ్యాహ్నం 2: 30 నిమిషాలకు బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. బైక్ ర్యాలీ ప్రారంభమై పులంగ్ మీదుగా ఆర్ఆర్ చౌరస్తా, బడా బజార్ మీదుగా నెహ్రూ పార్క్ చేరుకొని అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిజామాబాద్ నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రేపు నిర్వహించే బైక్ ర్యాలీ మరియు బహిరంగ సభను విజయవంతం చేయాలని, అదే విధంగా నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో షబ్బీర్ అలీ గారిని ఘన మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమించడం సంతోషంగా ఉందని, రేపు షబ్బీర్ అలీ గారు మొదటిసారి నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘనంగా బైక్ ర్యాలీతో స్వాగతం పలకడం జరుగుతుందని, అదేవిధంగా నెహ్రూ పార్కు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. బైక్ ర్యాలీ బోర్గం బ్రిడ్జి వద్ద ప్రారంభమై పూలంగ్ మీదుగా ఆర్ఆర్ చౌరస్తా, బడా బజార్ మీదుగా నెహ్రూ పార్కు చేరుకొని అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, కావున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,మొహమ్మద్ నయీం అలీ,నజీబ్ అలీ,%సతీ%. శివ ప్రసాద్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ,జిల్లా %చీూఖ×% అధ్యక్షులు వేణు రాజ్, %చీూఖ×% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపూల్ గౌడ్,రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు జావేద్ అక్రమ్, గడుగు రోహిత్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఇర్ఫాన్ అలీ, అబుద్ బిన్ హందం,అబ్దుల్ ఏజజ్,ఈసా,కేశ మహేష్,బొబ్బిలి రామకృష్ణ,విజయ్ పాల్ రెడ్డి,నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డను .. నన్ను ఆశీర్వదించండి.. కాసుల బాలరాజ్



కాసుల బాలరాజ్

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 06(సూర్య మేజర్‌న్యూస్): జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను బీసీ బిడ్డనని, తనకు ప్రజలు ఆశీర్వదించాలని బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థిగా కాసుల బాలరాజ్ తన నామినేషన్‌ను సోమవారం దాఖలు చేశారు. అనంతమైన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో బాన్సువాడ సర్పంచ్, ఎంపీపీ. మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించి, నిజాయితీగా పని చేశానన్నారు. బాన్సువాడ జిల్లా కోసం 107 రోజులు దీక్ష చేపడితే పోచారం శ్రీనివాస్ రెడ్డి కేసులు చేయించారని, బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటానన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే ఎన్నికల్లో గెలిచి వారికి సేవ చేసుకుంటానని, ఓడిపోతే ప్రతిపక్షంలో ఉండి వారి సమస్యలపై పోరాడుతానన్నారు. డబ్బు, ఆస్తులపై వ్యామోహం లేదని, కష్టపడి ఇల్లు కట్టుకుంటే దానిపై కూడా ఆరోపణ చేస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో కాంగ్రెస్ టికెట్‌పై రెండుసార్లు పోటీ చేసి, కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ గట్టి పోటీ ఇచ్చానని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఇంకా టికెట్ ఖరారు చేయనప్పటికీ మంచి రోజు కావడంతో తన నామినేషన్ దాఖలు చేశానన్నారు. పదో తేదీనా భారీ ర్యాలీగా వెళ్లి 2వ సెట్ నామినేషన్ దాఖలు చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, ఎన్నికల్లో రూపాయి ఖర్చు పెట్టకుండా గెలుపు సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

# నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పోచారం శ్రీనివాస్‌రెడ్డి గెలుపు అనివార్యం



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 06(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ 6, 7వ వార్డ్ లో బీఆర్ఎస్ పార్టీ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బాన్సువాడతో పాటు, నియోజకవర్గంలోజరిగిన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు, అందుతున్న సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాన్ని మహిళలకు అందిస్తూ వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు గ్రామాలు ఎట్లా ఉండేనో, ఇప్పుడు ఎలా మార్పు చెందాయో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇప్పుడు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు వస్తుంది. 24 గంటల కరంటు సరఫరా అవుతుంది. గల్లిగల్లికి సిసీ రోడ్లు వేయించా మన్నారు. మన నియోజకవరగంలోని పిల్లల కోసం హైస్కూల్ లో అదనంగా తరగతి గదులను నిర్మించారని తెలిపారు. వృద్దులకు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు 2016 రూపాయలు వస్తున్నాయి. కేసీఆర్ గారు ప్రకటించిన కొత్త మేనిఫెస్టో ప్రకారం పెన్షన్ 5016 రూపాయలు అందుతాయన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డి గత పదేళ్లుగా రైతులను కంటికి రెప్ప లాగ కాపాడుతున్నారు. నిజాంసాగర్ కాలువలను ఆధునీకరించి, చివరి ఎకరాకు కూడా నీళ్ళు అందిస్తున్నారు. గత పదేళ్ళలో ఏటా రెండు పంటలు పండిరచుకున్నాం. ఎకరాకు 10,000 రూపాయల రైతుబంధు వస్తుంది. మన కొత్త ప్రభుత్వం వచ్చాక 16,000 లు వస్తాయి. ప్రతి పేదవారికి అయిదు లక్షల రూపాయల కేసీఆర్ బీమా అమలు చేస్తారన్నారు. రేషన్ కార్డుపై సన్న బియ్యం పంపిణీ అందుతాయి. రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ లభిస్తుంది. భవిష్యత్తు లో మన నియోజకవరగం ఇంకా బాగుపడాలంటే మనమందరం కారు గుర్తుపై ఓటు వేసి పోచారం శ్రీనివాస రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కామారెడ్డి జిల్లా రైతు బంధు అధ్యక్షులు అంజిరెడ్డి, పాక్స్ చైర్మన్ కృష్ణ రెడ్డి, బాన్సువాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాత బాలకృష్ణ, కౌన్సిలర్లు జుబెర్, సరిత, నాయకులు అనిత, ప్రతిమ రెడ్డి, నర్సుగొండ, కిరణ్, యునుస్, శివ, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నామినేషన్ వేసేందుకు గాడిదతో వచ్చిన యువకుడు



బాన్సువాడ టౌన్, నవంబర్ 06(సూర్య మేజర్‌న్యూస్): ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నప్పటికి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ బీర్కూర్ మండలానికి చెందిన భాస్కర్ అనే యువకుడు వినూత్న రీతిలో తన నిరసనను వ్యక్తపరిచాడు. ఆయన సోమవారం బాన్సువాడలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి నామినేషన్ వేసేందుకు గాడిదతో కలిసి వచ్చాడు. అక్కడే ఉన్న పోలీసులు అతన్ని అడ్డుకుని గాడిదను నిలిపివేసి అతనిని ఆర్ఓ కార్యాలయంలోకి అనుమతించారు. దీంతో ఆయన స్వతంత్ర్య అభ్యర్థిగా తన నామినేషన్ వేశాడు. అక్కడే ఉన్న పోలీసులు ఆయన తిరిగి వచ్చే వరకు గాడిదను నిలువుదల చేశారు. ఏదిఏమైనా ప్రభుత్వ తీరును నిరసిస్తూ యువకుడు తెలిపిన నిరసన ఫోటోలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

## కబడ్డీ పోటీలకు పొతంగల్ విద్యార్థినులు



గాంధారి (సూర్య ): కామారెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ అండర్ -17 పోటీలకు పొతంగల్ క్రీడాకారిణులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. సోమవారం ఎల్లారెడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జోనల్ స్థాయి కబడ్డీ అండర్ 17 విభాగంలో ఎంపికలు జరిగాయాని అన్నారు. ఈ ఎంపికలలో గాంధారి మండలం పొతంగల్ పాఠశాలకు చెందిన ఇస్రత్, సంధ్య, సౌమ్య, ప్రణతి అనే నలుగురు విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కాటిపల్లి వెంకట రమణా రెడ్డి తరుపున నామినేషన్ దాఖలు



కామారెడ్డి, నవంబర్ 06, సూర్య : కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి గా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తరుపున సోమవారం బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. అదేవిధంగా అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేసీఆర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవంత్ రెడ్డిలు ఇద్దరు కూడా స్థానికేతరులు కాబట్టి స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని గెలిపించుకుని, అవినీతి రహిత కామారెడ్డి కి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్, 11 వ వార్డు కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్, 17 వ వార్డు కౌన్సిలర్ నరేందర్, నాయకులు భారత్, సురేష్ లు పాల్గొన్నారు.

# కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా



**- ప్రభుత్వ విప్ బాల్క సుమన్**

కామారెడ్డి, నవంబర్ 06, సూర్య :కేసీఆర్ లేకపోతే తెలగాణ వచ్చేదా అని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ యువతను ప్రశ్నించారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య కన్వెన్షన్ హాలులో నిర్వహించిన విద్యార్థి యువజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ..

కేసీఆర్ గెలుపు కోసం పదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన పథకాలను బీఆర్ఎస్ విద్యార్థి యువత సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని బాల్క సుమన్ యువతకు పిలుపునిచ్చారు. అదేవిధంగా నాడు ఉద్యమంలో కాంగ్రెస్, బీజేపీ ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ దీక్షతో ఢిల్లీ పార్లమెంట్ మెడలు వంచి తెలంగాణ తెచ్చుకున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఎక్కడి వాళ్ళని ప్రశ్నించిన సుమన్ నాడు వాళ్ళు ఉద్యమం కోసం పోలీసు దెబ్బలు తిన్న రోజు ఉన్నారా అని నిలదీశారు. నాడు చంద్రబాబు చెప్పులు మోసిన ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. నవంబర్ 30 వరకు మొబైల్ ఫోనే మనకు ఆయుధమన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల కళ్ళు తెరిచేలా ప్రచారం చేయాలని సూచించారు. నాడు ఉద్యమంలో ముందంజలో ఉన్నది విద్యార్థి యువకులేనని, నేడు ఎన్నికల్లో కూడా విద్యార్థుల పాత్ర ఉండాలన్నారు. భారీ మెజారిటీతో కేసీఆర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో ఇబ్రాహీంపేట్ వాసుల చేరిక



బాన్సువాడ టౌన్, నవంబర్ 06(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ మండలంలోని ఇబ్రాహీంపేట్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి పోచారం భాస్కర్‌రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇబ్రాహీంపేట్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలు పద్మశాలి గంగారాం, గర్గుల గంగారాం, శ్రీనివాస్ దర్జీ, అబ్బాస్, మోసిన్ అబ్బు, బీజేపీ పార్టీ నుండి అవుసుల ప్రవీణ్, గర్గుల రాజు, శంకర్, అనిల్, సాయి కుమార్, వారి అనుచరులు సుమారు 20 మంది బాన్సువాడలోని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భాస్కర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సదర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతోందని, రాష్ట్ర ఏర్పాటు తర్వాత సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని, సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని అన్నారు. తమను నమ్మి వచ్చిన కార్యకర్తలను ఎల్లవేళల కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రాహీంపేట్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నారాయణ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు నారాయణ రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సాయిలు, రమేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ వాడిని ఆశీర్వదించండి అందుబాటులో ఉంటా ...

### బిజెపి అభ్యర్థిధన్ పాల్ సూర్యనారాయణ



నిజాంబాద్ ,నవంబర్ 6 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లో రైల్వే స్టేషన్ రోడ్ లో గల క్లాత్ మార్చంట్ భవన్ బట్టల వస్త్రా వ్యాపారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ధన్ పాల్ సూర్యనారాయణ హాజరైయినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ లో ఒకడిగా ఉంటూ గత ఎన్నో సంవత్సరాలు గా మీ మధ్యలో ఉన్నవాడిని నాకు అన్నివిధాలుగా మీరు ఎల్లప్పుడూ సహకరించారు ఈ ఒక్క సారి నాకు అవకాశం కలిపించండి నేను కాదు మీరు అని చేయండి అభివృధి చేసి చూపిస్త కెసిఆర్ పరిపాలన చూశాము ఒక్క సారి బిజెపి ప్రభుత్వానికి అవకాశం ఇవ్వండి నగరాన్ని సుందరికరణ చేస్తా బట్టల వ్యాపారుల కు అండగా నేను ఉంటా నా పనితనం మీకు తెలుసు మీరు ఒక్కసారి నాకోసం పనిచేయండి 5 సంవత్సరాలు మీకోసం పనిచేస్తా అన్నారు మోదీ ప్రభుత్వం ముద్ర లోన్ ప్రవేశ పెట్టి ఎంతో మందికి ఉపాధి కల్పించింది అన్నారు ఈ సందర్భంగా వస్త్ర వ్యాపారులు సూర్యనారాయణ గారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో అధ్యక్షులు %ాుం=% ప్రసాద్, బోగా రమేష్, నొమన్, శ్రీనివాస్, శేఖర్ వస్త్రా వ్యాపారులు పాల్గొన్నారు

## రాజంపేట: ముమ్మరంగా వాహనాల తనిఖీలు

రాజంపేట నవంబర్ 5 సూర్య మండల కేంద్రంలో పోలీసులు ముమ్మరంగా వాహానాలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని పెద్దపల్లి చౌరస్తా వద్ద ఎస్సై సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వాహానాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒకరు పోలీసులకు సహకరించాలని చెప్పారు. అక్రమంగా ఎవరైనా మద్యం తరలించినా కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోడ్డునిబంధనలు పాటించాలని తెలిపారు.



### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వరి పంటకు ప్రతీ క్వింటాలుకు 500 బోనస్



భీంగల్ నవంబర్ 06 (సూర్య న్యూస్) భీంగల్ మండలంలో సోమవారం రోజున పల్లికొండ, బాచన్ పల్లి, పిప్రీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారు ఈరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు పండించే వరి పంటకు ప్రతీ క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని తెలిపారు. గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 2 యూనిట్ల విద్యుత్ అందిస్తామని తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీడిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందని మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 అందిస్తామని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛను 4000 రూపాయలు అందిస్తామని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం మరియు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని వందల కోట్ల రూపాయల అవినీతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రభుత్వం చేసిందని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన పెంజర్ల మహేందర్ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 06, సూర్య : కామారెడ్డి నియోజకవర్గంలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా అఖిల భారత ఓసి సంఘం జాతీయ అధ్యక్షుడు పెంజర్ల మహేందర్ రెడ్డి సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్రవర్ణ పేదలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా జర్నలిస్టులందరికీ 500 గజాల స్థలంలో పక్కా ఇల్లు నిర్మించాలని అన్నారు. మీ అమూల్యమైన ఓటు వేసి తనను ఆశీర్వదించాలని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ లోకి జైతపూర్ సొసైటీ చైర్మన్...

### 100మంది మహిళలు, నాయకులు చేరిక

ఎడపల్లి, నవంబర్ 06(సూర్య న్యూస్)ఎడపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగాచేరికలు కొనసాగాయి. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రం శివారులోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జైతపూర్ గ్రామానికిచెందిన కో ఆపరేటివ్ చైర్మన్ నారాయణ తో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు, మహిళలు సుమారు 100 మంది కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.

# నాది అభివృద్ధి, సంక్షేమ మంత్రం

**-ఆర్మూర్ ప్రజల కోసం యంత్రంలా పనిచేస్తున్నా**

**-ఈ ఎన్నికల్లో నేను అరాచక శక్తులతో తలపడుతున్నా....**

**-కాంగ్రెస్, బీజేపీ లు తెలంగాణ ద్రోహులు**

**-అభివృద్ధిలో దూసుకుపోతున్న అర్మూర్ ..**

**-నేను హ్యాట్రిక్ సాధించి తీరుతా**

**-ప్రజా ఆశీర్వాద సభల్లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



ఆర్మూర్ నవంబర్6:(సూర్య న్యూస్)"నాది అభివృద్ధి, సంక్షేమ మంత్రం. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పదేళ్లుగా యంత్రంలా పనిచేస్తున్న అని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం నందిపేట్ మండలంలోని లక్కంపల్లి, చిమ్రాజ్ పల్లి గ్రామాల్లో "ప్రజాశీర్వాద సభలు" నిర్వహించారు. ఆయా గ్రామాలలో జీవన్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు బోనాలతో తమ అభిమాన నేతకు బ్రహ్మ రథం పట్టారు. పూలమాలలు, శాలువాలతో గ్రామస్తులు, పలు కుల సంఘాలు, ప్రజా సంఘాల పెద్దలు జీవన్ రెడ్డిని సత్కరించారు. యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించి కేరింతలు కొట్టారు.

"జై జీవనన్న, జైజై కేసీఆర్, జై తెలంగాణ", ఆర్మూర్ గడ్డ జీవనన్న అడ్డా" అన్న నినాదాలతో నందిపేట్ మండలం దద్దరిల్లింది. ఆయన ప్రతీ ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. గడపగడపకూ తిరిగి తనను ఆశీర్వదించాలని అర్థించారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన సభల్లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టిన తీరు చూసి తెలంగాణ రాష్ట్రం వచ్చిన రోజు ఎంత సంతోషపడ్డానో అంతకు మూడు రెట్లు ఇప్పుడు సంతోష పడ్డానని తెలిపారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న అర్మూర్ నియోజకవర్గాన్ని చూసి నిర్ణయం తీసుకోండి.

పదేళ్లలోనే వందేళ్ల అభివృద్ధి చూపించా. 2014కు ముందు అంధకారం ఆవరించిన ఆర్మూర్ నియోజకవర్గం నేడు అభివృద్ధి వెలుగులో మెరుస్తోంది.

3వేల కోట్ల రూపాయలతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా అని జీవన్ రెడ్డి చెప్పారు.

రైతు బంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, పల్లెప్రగతి, మనఊరు-మనబడి, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అన్ని కుల సంఘాలు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి లక్కంపల్లి, చిమ్రాజ్ పల్లి గ్రామాలకు కోట్లాది రూపాయల నిధులొచ్చాయని జీవన్ రెడ్డి వెల్లడిస్తూ పనులు, పథకాల వారీగా ఖర్చు చేసిన వివరాలతో ఈ రెండు గ్రామాల నివేదికలను ప్రజల ముందు ఉంచారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ. 3వేల భృతితో పాటు

ఆసరా పెన్షన్లు రూ.5 వేలకు, వికలాంగుల పెన్షన్లు రూ.6వేలకు,రైతుబంధు రూ.16 వేలకు పెరుగుతాయన్నారు

అర్హులైన వారికీ రూ. 400కే సిలిండర్,

తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. 93 లక్షల మందికి రూ. 5 లక్షల చొప్పున వచ్చే కేసీఆర్ బీమా ప్రతి ఇంటికీ ధీమా' అని ఆయన అన్నారు. 62 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తో గ్రామాలలో జరిగిన అభివృద్ధి శూన్యం అని, దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి కి నోచుకున్నాయని జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్తోనే సంక్షేమ పాలన సాధ్యం అన్నారు.

సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ఫస్ట్ అని అన్నారు. కేసీఆర్ తెచ్చిన

'పల్లె ప్రగతి'తో గ్రామాల రూపురేఖలు మారాయని పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ రాజ్యం కేసీఆర్ తోనే సాధ్యమవు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ , పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని, భవిష్యత్తులో గ్రామాలను కూడా పట్టణాల లాగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తెలంగాణ వస్తే ఏమొస్తదన్న సన్నాసులకు ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధే జవాబు.

ఈ ఎన్నికల్లో నేను అరాచక శక్తులతో తలపడుతున్నా.

మీరు పెంచుకున్న బిడ్డనైన నాకు ఓటు అనే వజ్రాయుధంతో అండగా నిలవండి.

### మాచారెడ్డి మండల జడ్పీటిసిని పరామర్శించిన ఐటీ శాఖ మంత్రి వర్యులు

మాచారెడ్డి సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి మండల జడ్పీటిసి సభ్యులు మినుకూరి రామిరెడ్డిని కామారెడ్డి తన స్వగృహంలో సోమవారం రోజు ఐటి శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు ఆయన వెంట ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ముజుబుద్దీన్ మాజీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమలరెడ్డి రాష్ట్ర నాయకులు ఎంజీ వేణుగోపాల్ గౌడ్ జడ్పీకో ఆప్షన్ సభ్యులు ముస్తాక్ హుస్సేన్ మాచారెడ్డి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు బాలచంద్రం గజ్జ నాయక్ తాండ సర్పంచ్ హంజీ నాయక్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీజ్ పాల్గొన్నారు



# కామారెడ్డిలో దొరల ఆటలు సాగవు

**- బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి, నవంబరు 06, సూర్య :కామారెడ్డి నియోజకవర్గ బీబీపేట్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన 28 మంది యువకులు బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధానికి దగ్గరగా అన్ని సౌకర్యాలు కలిగిన కామారెడ్డిపై దొరల కన్ను పడిందని, ఎన్నికల వేళ అభివృద్ధి పేరిట దోచుకునేందుకు దొరలు వస్తున్నారని, వాళ్ళు వస్తె అభివృద్ధి కాదు సరి కదా ప్రజల వద్ద ఉన్నది దొచుకుంటారని అన్నారు. ప్రజలు తమ భూములు దరణిలో పదిలంగా ఉన్నయో లేదోనని మీసేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారని, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని కామారెడ్డిలో దొరల ఆటలు సాగవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మనసు పెట్టి పని చేశాను



**- ప్రజలకు కడుపులో పెట్టి కాపాడుకుంటున్నారు**

**- నా విశ్వాసాన్ని నిజం చేశారు**

**- నా కోసం తరలివస్తున్న వేలాది జనమే ఇందుకు నిదర్శనం**

**- గత ఎన్నికల్లో మాట ఇచ్చిన పనులన్నీ పూర్తి చేశాను**

**- ఇప్పుడు ఇస్తున్న హామీలన్నీ నెరవేర్చి చూపిస్తా**

**- సూడబుద్ధి గాని భీమ్ గల్ ను సుందరంగా తీర్చిదిద్దాను**

**- మేనిఫెస్టోలో కెసిఆర్ పథకాలు సకలజనులకు వరాలు**

**- ఆశీర్వదించి మళ్లీ గెలిపించండి.. మళ్లీ ఐదేళ్లు మీ సేవకుడిగా పనిచేస్తా**

**- నామినేషన్ సందర్భంగా వేలాది మందితో ర్యాలీలో ప్రసంగించిన మంత్రి వేముల**

**నిజామాబాద్, నవంబర్ 06 (సూర్య న్యూస్)**

ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం మనసుపెట్టి పనిచేస్తే ప్రజలు కడుపులో పెట్టి కాపాడుకుంటారని తాను నమ్మిన విశ్వాసాన్ని నియోజకవర్గ ప్రజలు నిజం చేశారని రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తన నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చిన ప్రజలే ఇందుకు నిదర్శనం అన్నారు. బాల్కొండ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం భీంగల్ లో తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిమంది స్వచ్ఛందంగా భీంగల్ కు తరలివచ్చారు. వేలాదిమంది గులాబీ సైనికులు, బోనాలతో వేలాదిమంది మహిళలు, వలగొడుగులతో, గులాబీ జెండాలతో రైతులు, తదితర వర్గాల వారు ఈ సందర్భంగా భీంగల్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని సుభాష్ నగర్ నుంచి మొదలయ్యి బుర్ర హనుమాన్, అంగడి బజార్, నంది గల్లి, హరిజనవాడ గుండా ముచ్కూర్ చౌరస్తా వరకు సాగింది. ర్యాలీ మొత్తం గులాబీ పార్టీ నినాదాలతో, డప్పుల దరువులతో, గులాబీల గురుతులే రామక్కా పాటలతో హోరెత్తిస్తూ.. ప్రశాంత్ రెడ్డి ని ఆశీర్వదిస్తూ కొనసాగింది. ముచ్కూర్ చౌరస్తా వద్ద ర్యాలీలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వేలాది జనాలను ఉద్దేశించి ఉద్వేగంగా ప్రసంగించారు. తనను రెండు సార్లు ఎన్నుకున్న ప్రజల కోసం మనసు పెట్టి పని చేశానని, అందుకు ప్రజలు తనను కడుపులో పెట్టి కాపాడుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఏమిచ్చినా ఇంతటి ప్రేమను అందిస్తున్న ప్రజల రుణం తీర్చుకోలేను అన్నారు. సీఎం కేసీఆర్ దయతో నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి అందించానన్నారు. ప్రజలు అడిగిన 90% చేసి చూపించానన్నారు. ఏవైనా మిగిలిపోయిన పనులు 10 శాతం ఉంటే వాటిని పూర్తి చేసే పూర్తి బాధ్యత తనదేనని పునరుద్ఘాటించారు.

సాగునీటి విజయాలు... నా జీవితంలో మరిచిపోలేని ఘట్టాలు..

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చానని గుర్తు చేశారు. ఆ ఎన్నికలవేళ ఇచ్చిన హామీలను కమిట్మెంట్ తో పనిచేసే పూర్తి చేశానని చెప్పారు. రూ.2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునర్జీవం పథకాన్ని పూర్తిచేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. 300 కిలోమీటర్ల దూరంలోని కాళేశ్వరం జలాలను వరద కాలువ ద్వారా రివర్స్ పంపింగ్ ద్వారా ఎదురెక్కించి ఎస్సారె- స్పీలో నింపుకున్న ఘట్టాన్ని చూసినప్పుడు తాను మళ్లీ జన్మించినంత ఆనందపడ్డాను అన్నారు. పునర్జీవంతో గుత్ప, చౌటుపల్లి హనుమంత్ రెడ్డి, నవాబు , మొదలగు ఎత్తిపోతల పథకాలతో సహా 80 వేల ఎకరాలకు సాగునీటిని అందించే ప్యాకేజ్-21 పథకానికి సైతం నీరు సమృద్ధిగా అందుతుందన్నారు. నియోజకవర్గంలో 42 కిలోమీటర్ల పొడవునా పారుతూ వృధాగా గోదావరిలో కలిసిపోయే కప్పల వాగు పెద్దవాగుల్లో సీఎం కేసీఆర్ సహకారంతో 24 చెక్ డ్యాములు మంజూరు చేయించుకుని 17 పూర్తి చేయించుకున్నామన్నారు. దీంతో ఈ వాగుల వెంట 32 గ్రామాల రైతుల భూములకు సాగునీటి ప్రయోజనం అందుతున్నది అన్నారు. వీటితోపాటు కాళేశ్వరం జలాలను ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ నుంచి పైప్ లైన్ ద్వారా తీసుకొచ్చి కప్పల వాగులో పారించుకున్న ఘట్టం తన జీవితంలో మరపురాని మధుర ఘట్టమని పేర్కొన్నారు. గట్టు పొడిచిన వాగు ప్రాజెక్టు కాలువల పూర్తి, పల్లికొండ ప్రాజెక్టు, గుమ్మిర్యాల చౌటుపల్లి హనుమంత్ రెడ్డి తదితర ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు విజయవంతంగా సాగునీరు అందించిన సందర్భాల్లో తన ఆనందం వర్ణించలేనిదని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏకంగా 18 విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మించుకోవడం, 46 5ఎంవిఐ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవడం తో రైతన్నలకు కరెంటు కష్టాలు తీరిన సందర్భం గుండెల నిండా గుర్తుండిపోతుందన్నారు.

సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందించే లక్ష్యంతో రూపొందించారన్నారు. కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కాగానే అమలు చేసే పథకాలు సకల జనులకు వరాల లాంటివని మంత్రి అభివర్ణించారు. ఇప్పుడున్న రూ. రెండువేల ఆసరా పింఛన్ కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రూ. మూడు వేలకు పెంచుకొని ఐదేళ్లలో 5000 వరకు పెంచి ఇస్తామన్నారు. రైతుబంధు కూడా ఐదేళ్లలో రూ. 16 వేలకు పెంచి అందిస్తామన్నారు. ఏ పించను రాని మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పథకం కింద ప్రతినెల రూ. 3000 అందిస్తామన్నారు. గుంట భూమి ఉండి దురదృష్టవశాత్తు చనిపోయిన రైతుకు రూ.5 లక్షల బీమా ఇస్తున్న విధంగానే భూమిలేని వారికి సైతం మృతి చెందితే కేసీఆర్ బీమా పథకం కింద రూ.5 లక్షలు అందించి అండగా నిలుస్తామన్నారు. నరేంద్ర మోడీ వచ్చాక సిలిండర్ ధరను రూ. 1200 కు పెంచాడని గుర్తు చేస్తూ ఇకమీదట ఆ 1200 రూపాయల్లో 800 కేసీఆర్ ప్రభుత్వమే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెల్లించి సిలిండర్ను రూ.4 వందలకే అందిస్తారని వివరించారు. ప్రభుత్వం ఇప్పుడు అందజేస్తున్న దొడ్డు బియ్యానికి బదులు రేషన్ షాపుల ద్వారానే సన్నబియ్యాన్ని అందజేస్తామని మేనిఫెస్టో పథకాలను వివరించారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మళ్లీ ఐదేండ్లు మీ సేవకుడిగా పనిచేస్తానని మంత్రి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు వేలాదిగా పాల్గొన్నారు

# బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదు ?

**కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ తో ఆ పార్టీ చేసిన పాపాలు తొలగిపోవు**

**బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న ప్రశ్నించకుండా కాంగ్రెస్ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారింది**

**మాది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదు... బీసీల ప్రభుత్వం**

**ఎన్నికలొచ్చినప్పుడే బీసీలపై కాంగ్రెస్, బీజేపీలకు ప్రేమ ...**

**నిజామాబాద్ విలేకరుల సమావేశంలో కల్వకుంట్ల కవిత**



నిజామాబాద్,నవంబర్06 (సూర్య న్యూస్) బీసీ కులగణన ఎందుకు చేపట్టడంలేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

సోమవారం రోజున నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు పొన్నాల లక్షయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డి లతో కలిసి కల్వకుంట్ల కవిత విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు ఉన్నాయి కాబట్టే బీసీలపై ఇతర పార్టీలకు ప్రేమ వచ్చిందని, ఎన్నికలు లేనప్పుడు బీసీలపై ప్రేమ చూపించింది ఎవరనేది తెలంగాణ ప్రజలు ఆలోచిస్తారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, భావితరాల భవిష్యత్తే సీఎం కెసిఆర్ కి ముఖ్యమని తేల్చి చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదని అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తిని ఎందుకు తొలగించారన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని అన్నారు. “బీసీ అధ్యక్షుడిని తొలగించి కొత్తగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని అంటున్నారు. ఉన్న పదవిని ఊడగొట్టి ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రాదని తెలిసి మరీ లేని పదవిని ఇస్తామని చెప్పడమంటే బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే. గత ఎన్నికల్లో బిజెపి 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఉంది. బీసీ ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి చేస్తారు? బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం. అది పనికొచ్చే నినాదం కాదు. “ అని స్పష్టం చేశారు. జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇటువంటి పార్టీ వచ్చి బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని, తెలంగాణ బీసీలు చైతన్యం కలిగిన వారు కాబట్టి కచ్చితంగా సీఎం కేసీఆర్ కే అండగా నిలబడతారని తేల్చి చెప్పారు. ఎన్నికలు వచ్చినందునే ఇతర పార్టీలకు బీసీలపై ప్రేమ ఉప్పొంగుతోందని అన్నారు. 2010కి ముందు దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులగణన చేపట్టారని, కానీ ఇప్పటి వరకు నివేదికను బహిర్గతం చేసే దమ్ము ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. 2010లో రాజ్యసభలో మహిళా బిల్లును ఆమోదించిన సమయంలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించలేమని కూడా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణన అంటేనే ఒక అంటరాని అంశంగా బీజేపీ భావిస్తోందని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని చెప్పారు. బీసీ కులగణన ఎందుకు చేపట్టలేకపోతున్నదో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. జాతీయ బీసీ కమిషన్ ను నిర్వీర్యం చేయడం సరికాదని సూచించారు. 2004లోనే బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో ను తీసుకొని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం అందించారని, 20 ఏళ్లు గడిచినా కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయకపోవడంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కులవృత్తుల కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం కులవృత్తులకు చేయుత ఇవ్వకుండా వారి బీసీల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని అడిగారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరన్నది చింతించాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాల మధ్య ఎలా చిచ్చు పెడుతున్నదో అన్నదానిపై ప్రజల్లోకి తీసుకెళ్తామని వివరించారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టిన విధానాన్ని ప్రజలకు వివరించి మెప్పిస్తామని, నిజామాబాద్ అర్బన్ లో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ గుప్త భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.